


# కరపత్రం

SINCE 2014

గురువారం అక్టోబరు 16 2025 | సంపుటి : 2 | సంచిక : 13 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు :4



## కర్నూలు పర్యటన..

### తెలుగులో ప్రధాని మోదీ ట్వీట్

దిల్లీ: కర్నూలు పర్యటన నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ తెలుగులో ట్వీట్ చేశారు. "అక్టోబర్ 16న నేను ఆంధ్రప్రదేశ్‌లో ఉంటాను. శ్రీశైలంలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్ల దేవస్థానంలో పూజలు చేస్తాను. ఆ తర్వాత కర్నూలులో రూ.13,400 కోట్లకు పైగా విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొంటాను. ఈ పనులు విద్యుత్, రైల్వేలు, పెట్రోలియం, రక్షణ, పరిశ్రమలతో పాటు మరిన్ని రంగాలకు సంబంధించినవి" అని 'ఎక్స్'లో ప్రధాని పేర్కొన్నారు.

ఉమ్మడి కర్నూలు జిల్లాలో ప్రధాని మోదీ పర్యటనను విజయవంతం చేసేందుకు ఏపీ సర్కారు అన్ని విధాలా ఏర్పాట్లు చేసింది. రాష్ట్ర మంత్రుల ఉన్నత స్థాయి బృందం ఇప్పటికే నంద్యాలకు చేరుకొని ఏర్పాట్లపై సమీక్షించింది. మోదీ పర్యటనను చరిత్రాత్మక పర్యటనగా గుర్తుండిపోయేలా విజయవంతం చేయాలని మంత్రులు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. కార్యక్రమం విజయవంతం చేసేందుకు క్షేత్రస్థాయిలో కూటమి పార్టీల శ్రేణులు ఎలా పనిచేయాలనే దానిపై దిశానిర్దేశం చేశారు.

## త్వరలో వందేభారత్ 4.0: కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్


2లో

## కరూర్ తొక్కిసలాట..

విజయ్ ఆలస్యంగా రావడమే కారణం: స్టాలిన్


2లో

## 'పేరు' తెచ్చిన పొరబాటు.. ఆ కంపెనీలోకి రూ.4300 కోట్లు!

పేరులో ఏముంది..? అనుకోవడానికి లేదు. ఈ విషయం ఎల్‌జీ సంస్థలో షేర్లు కొన్న ఇన్వెస్టర్లకు బాగా తెలిసొచ్చింది. ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ స్టాక్ మార్కెట్‌లో బంపర్ లిస్టింగ్ అయిందిగా.. ఇప్పుడేంటి సమస్య అనిపిస్తుందా..? ఇక్కడే 'పేరు'తో చిక్కొచ్చింది. ఆ పొరబాటు విలువ అక్షరాలా రూ.4,372 కోట్లు .


2లో

## కామారెడ్డి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం




సస్కూటీని ఢీకొన్న టిప్పర్...ముగ్గురు దుర్మరణం

2లో

## జర్నలిస్టుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత

### త్వరలో అక్రిడిటేషన్ పాలసీ
### మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తుందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. పాత్రికేయుల కోసం ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ కార్యక్రమాలు అర్హులైన జర్నలిస్టులకు అందేలా విధి విధానాలను రూపొందిస్తున్నామని తెలిపారు. బుధవారం నాడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో మీడియా అకాడమీ ఛైర్మన్ కె.శ్రీనివాసరెడ్డి, సమాచార పౌరసంబంధాల శాఖ కమిషనర్ సిహెచ్. ప్రియాంక, సిపిఆర్‌వో మల్సూర్ తో కలిసి అక్రిడిటేషన్ పాలసీపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ అర్హులైన జర్నలిస్టుల గౌరవాన్ని కాపాడేవిధంగా శాస్త్రీయ పద్ధతిలో అక్రిడిటేషన్ పాలసీ ఉండాలని అధికారులను ఆదేశించారు. వీలైనంత త్వరగా అక్రిడిటేషన్ కార్డులను జారీ చేయడానికి ఈనెల చివరినాటికి పాలసీ విధివిధానాలను కొలిక్కితీసుకురావాలని ఆదేశించారు.

## జూబ్లీహిల్స్ ఉపఎన్నిక.. నామినేషన్ దాఖలు చేసిన మాగంటి సునీత


2లో

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక.. భాజపా అభ్యర్థి ఖరారు


2లో

## బిసి ఐకాస ధర్నాకు సంపూర్ణ మద్దతు



బీసీ ఐకాస ధర్నాకు భారత రాష్ట్ర సమితి నైతిక మద్దతు ఉంటుందని కేటీఆర్ తెలిపారు. బీసీ-ఐకాస ఆధ్వర్యంలో 'బంద్ ఫర్ జస్టిస్' పేరిట ఈనెల 18న తలపెట్టిన రాష్ట్ర బంద్‌కు మద్దతు ఇవ్వాలని కోరుతూ ఆర్.కృష్ణయ్య, కమిటీ ప్రతినిధులు తెలంగాణ భవన్‌లో కేటీఆర్‌ను కలిశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. అధికారంలో ఉన్నప్పుడు బీసీల కోసం కేసీఆర్ ఎన్నో చేశారు. బీసీలకు లాభం జరగాలంటే పార్లమెంటులో బిల్లు చేయాలి. అసెంబ్లీలో చేసి నెపాన్ని ఇతరులపై నెట్టడం సమంజసం కాదు. బీసీల విషయంలో కాంగ్రెస్‌ది చిత్తశుద్ధి లేని శివపూజ. బీసీలకు రాజకీయ రిజర్వేషన్లు మాత్రమే సరిపోతాయా? రాజకీయ రిజర్వేషన్లతోపాటు అన్ని రకాలుగా మేలు జరగాలి. ధర్నాకు మద్దతు ఇస్తామంటున్న భాజపానే బిల్లు పెడితే అయిపోతుంది కదా అని వ్యాఖ్యానించారు.

## తెలంగాణ మంత్రి శ్రీధర్ బాబుకు అరుదైన గౌరవం


2లో

## సంగారెడ్డి జిల్లాలో భారీగా గంజాయి పట్టివేత


2లో

కరపత్రం
తెలుగు దిన పత్రిక
గురువారం అక్టోబరు 16 2025

# ఈ ఘటనల రేపటి దృశ్యం ఏమిటి

భారతదేశంలో కొన్ని సంఘటనలు అనూహ్యంగా రాజకీయ పరిణామాలకు దారితీయడం కద్దు. ఇటీవల చోటుచేసుకున్న కొన్ని ఘటనల రాజకీయ పర్యవసానాలు ఎలా ఉంటాయో వేచి చూడాల్సి ఉన్నది. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్‌పై బూటు దాడి కలిగించిన దిగ్భ్రమ నుంచి సమాజం తేరుకోకముందే హరియాణాలో పూరన్ కుమార్ అనే ఒక ఐపీఎస్ అధికారి ఆత్మహత్య చేసుకోవడం సంచలనంగా మారింది. ఈ రెండు ఘటనల మధ్య రాయబరేలీలో ఒక అమాయకుడిని చెట్టుకు కట్టి కొట్టి చంపారు. ఈ ముగ్గురూ దళితులే కావడం దేశంలో ఆ అణగారిన సామాజిక వర్గాల పరిస్థితిపై చర్చలకు దారితీస్తోంది. గ్వాలియర్ కోర్టులో అంబేద్కర్ విగ్రహావిష్కరణను కొందరు అడ్డుకోవడం, ఒక న్యాయవాది అనుచిత వ్యాఖ్యలు చేయడం కూడా ఉద్రిక్తతలకు కారణమైంది. ఈ సంఘటనలు ఏ మార్పును సూచిస్తున్నాయి? పూరన్ కుమార్ ఆత్మహత్య తర్వాత సంభవించిన పరిణామాలతో ప్రధానమంత్రి నరేంద్రమోదీ సోనేపట్‌లో జనవిశ్వాస్- జనవికాస్ కార్యక్రమంలో పాల్గొనవలసి ఉండగా తన పర్యటననే రద్దు చేసుకోవాల్సి వచ్చింది. ముఖ్యమంత్రి సైనీ పాల్గొనాల్సిన వాల్మీకి ఉత్సవాలను కూడా రద్దు చేశారు. పూరన్ కుమార్ ఆత్మహత్య చేసుకుంటూ రాసిన 9 పేజీల లేఖలో హరియాణాలో తాను ఎదుర్కొన్న కులవివక్షను, వేధింపులను ప్రస్తావించారు. డీజీపీతో సహా 12 మంది అధికారుల పేర్లను కూడా పేర్కొన్నారు. తనకు ప్రమోషన్లు రాకుండా అడ్డుకున్నారని, ప్రాధాన్యత లేని పోస్టింగులు ఇచ్చారని ఆయన ఆరోపించారు. తన భర్త ఆరోపణలు చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోనిపక్షంలో ఆయన భౌతిక కాయాన్ని పోస్ట్ మార్టమ్‌కు అప్పగించే ప్రసక్తి లేదని పూరన్ కుమార్ భార్య, ఐఏఎస్ అధికారి అమ్నీత్ కుమార్ పట్టుబడుతున్నారు. పూరన్ ఆత్మహత్య తర్వాత చండీఘడ్‌లో ఆయన నివాసాన్ని కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీతో సహా రాజకీయ పార్టీల నేతలందరూ సందర్శించడం ప్రారంభించారు. బిహార్‌లో ఎన్డీఏ మిత్రపక్షంగా ఉన్న లోక్‌జనశక్తి నేత, కేంద్రమంత్రి చిరాగ్ పాశ్వాన్ కూడా పూరన్ కుమార్ నివాసానికి వెళ్లి ప్రభుత్వ సంస్థల్లో కులఆధారంగా వివక్ష జరుగుతోందని విమర్శించారు. ఈ కుటుంబానికి న్యాయం జరగకపోతే ఏ దళిత కుటుంబమూ ప్రధాన స్రవంతిలో చేరేందుకు ముందుకు రాదని ఆయన అన్నారు. అక్టోబర్ 7న పూరన్ ఆత్మహత్య చేసుకోగా వారం రోజుల తర్వాత డీజీపీని సెలవుపై పంపించడం అనివార్యమయింది.

అధికార వ్యవస్థలోను, రాజకీయాల్లోనూ కుల వివక్ష దేశంలో కొత్తది కాదు. పూరన్ కుమార్ ఆరోపణల్లో వాస్తవాలు ఏ మేరకు ఉన్నాయో, ఆయన నిజంగా వివక్ష వల్ల ఆత్మహత్య చేసుకున్నారో అన్నవి సరైన విచారణ జరిగినప్పుడే తేలుతుంది కాని ఈ దేశంలో కుల వివక్ష తీవ్రంగా ఉన్నదన్న వాస్తవాన్ని ఎవరూ కాదనలేరు. అదే సమయంలో వివిధ అణగారిన కులాలను దరిచేర్చుకోకుండా రాజకీయాల్లో విజయం సాధించలేమన్న విషయం కూడా ఆయా పార్టీలకు తెలుసు. 16 శాతం దళితులు ఉన్న హరియాణలో కుల రాజకీయాల ప్రాధాన్యం తెలిసినందువల్లే గత ఎన్నికల్లో ఎస్సీల్లో మరింత వెనుకబడిన వర్గాలకు ఎన్నికల ముందు 20 శాతం రిజర్వేషన్ కల్పించారు. అదే సమయంలో సెల్జా వంటి దళిత నేతలను కాంగ్రెస్ విస్మరించడం కూడా బీజేపీకి ఉపయోగపడింది. ఇప్పుడు అదే బీజేపీకి పూరన్ కుమార్ ఆత్మహత్య సమస్యలు తెచ్చిపెడుతోంది.

నిజానికి హిందుత్వ ఆధారంగా అనేక కులాలను ఆకర్షించి బీజేపీకి ఓటు బ్యాంకు సాధించేందుకు రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ చాలా కాలంగా కృషి చేస్తోంది. 'రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఏ సిద్ధాంతానికీ బందీ కాదు. అది నిత్యం సమాజం అవసరాలకు తగ్గట్లుగా తనను తాను మార్చుకున్నందువల్లే అది దినదిన ప్రవర్ధమానమవుతోంది' అని ఆర్ఎస్ఎస్ వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆ పార్టీ సిద్ధాంతకర్త రాంమాధవ్ ఒక ఇంటర్వ్యూలో చెప్పారు. కమ్యూనిస్టు పార్టీ కూడా వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్నది కాని ఆ పార్టీ క్షీణ దశలో ఉన్నదని, 21వ శతాబ్దంలో కమ్యూనిస్టు పార్టీ ఆవశ్యకత తగ్గిపోతుండగా ఆర్ఎస్ఎస్ ఆవశ్యకత పెరిగిపోతోందని కూడా ఆయన వ్యాఖ్యానించారు. ఒక మెజారిటీ మతం ఆధారంగా పనిచేస్తున్న ఆర్ఎస్ఎస్‌ను ఒక రాజకీయ పార్టీ అయిన కమ్యూనిస్టు పార్టీతో పోల్చవచ్చా అన్న విషయాన్ని పక్కన పెడితే ఏ సంస్థ ప్రభావాన్ని అయినా అది ఎన్ని సంవత్సరాలు పూర్తి చేసుకున్నది అన్న విషయం ఆధారంగా అంచనా వేయడం కష్టం. 11 సంవత్సరాల క్రితం కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేందుకు ఆర్ఎస్ఎస్ విశేషంగా దోహదం చేసిందనడంలో సందేహం లేదు. అదే సమయంలో బీజేపీ అధికారంలో ఉన్నందువల్ల కూడా ఆర్ఎస్ఎస్ ప్రభావం పెరిగిందన్న విషయంలో కూడా అనుమానం లేదు. భారతీయ జనతా పార్టీ అభ్యున్నతికి ఆర్ఎస్ఎస్ కారణమైనందువల్ల మోదీ ప్రభుత్వం ఎదుర్కొనే ప్రశంసలనైనా, విమర్శలనైనా సంఘ్‌ను దృష్టిలో పెట్టుకోకుండా చేయడం సరైంది కాదేమో? ఒక రకంగా రాజగురువు పాత్రను సంఘ్ పోషిస్తుండడమే అందుకు కారణం.రాంమాధవ్ అన్నట్లు ఆర్ఎస్ఎస్ తనను తాను పరివర్తనం చేసుకుంటోంది. బీజేపీకి, ఆర్ఎస్ఎస్‌కూ పెద్ద తేడాలేని విధంగా ఈ మార్పు జరుగుతోంది. అనేకమంది బీజేపీ నేతలు ఆర్ఎస్ఎస్ శిక్షణా శిబిరాల్లో పాల్గొంటున్నారు. ఆర్ఎస్ఎస్‌ను ఒక ఎన్జీవోగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ చెప్పినప్పటికీ ప్రభుత్వంపై దాని ప్రభావాన్ని విస్మరించలేము. ఆర్ఎస్ఎస్, దాని అనుబంధ సంస్థలు మారుమూల ప్రాంతాల్లో కూడా రాజకీయ కార్యకలాపాల్లో క్రియాశీలకంగా పనిచేస్తున్నారు. బూత్ స్థాయి మేనేజ్‌మెంట్ నుంచి బీజేపీ నేతల మధ్య విభేదాలు తొలగించేందుకు కూడా ఆ సంస్థ ప్రయత్నిస్తోంది. వివిధ రాజకీయ పార్టీల మధ్య పొత్తులు సంఘ్ వల్లే ఏర్పడుతున్నాయి.ఒకప్పుడు అగ్రవర్ణాల పార్టీగా, బ్రాహ్మణ%-%బనియా పార్టీగా మాత్రమే గుర్తింపు పొందిన భారతీయ జనతా పార్టీ ఇవాళ దళితులు, ఆదివాసీలు, ఇతర అణగారిన వర్గాల్లో చొచ్చుకువెళ్లేందుకు సంఘ్ అనేక కార్యకలాపాలు నిర్వహించడమే ప్రధాన కారణం. ఉత్తర భారతదేశంలో కాన్షీరామ్ ప్రయోగం విఫలమయ్యాక దళితులను పెద్ద ఎత్తున తమ వైపునకు తిప్పుకునేందుకు చాలా కాలం నుంచి ఆర్ఎస్ఎస్ యత్నిస్తోంది. కాన్షీరామ్ విమర్శించిన చెంచారాజ్ సంస్కృతే ప్రత్యామ్నాయ దళిత రాజకీయాలకు నష్టం చేకూరుస్తుందేమో? 2014, 2019 లోక్‌సభ ఎన్నికల్లో అత్యధిక దళిత ఓట్లు బీజేపీ సాధించేందుకు ఆర్ఎస్ఎస్ కారణం అనడంలో అతిశయోక్తి లేదు.నిజానికి దళితులను హిందూత్వ వైపునకు మళ్లించడంలో ఆర్ఎస్ఎస్ రూపొందించిన భూమిక ఆధారంగానే బీజేపీ పనిచేస్తోంది. దళితులను రాజకీయంగా సమీకరించడంలో భాగంగా వారిలో వేర్వేరు సాంస్కృతిక వర్గాలను, స్థానిక ఆచారాలను, వారు ఆరాధించే సద్గురువులను హిందూత్వలో విలీనం చేసేందుకు సంఘ్ చాలా కాలంగా కృషి చేస్తోంది. 'సామాజిక సమరసత మంచ్' పేరుతో దళితుల్లో చొచ్చుకుపోయే ప్రయత్నం చేసింది. రవిదాస్, కబీర్, శివనారాయణ్ సందేశాలను స్వంతం చేసుకుంది. తమ సాధువులు, గురువులకు ఇస్తోన్న గౌరవాన్ని దళితులూ గుర్తించి సంఘ్ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. సమానత్వం, గౌరవం కోసం దళితుల తపనను అర్థం చేసుకునే ప్రయత్నం చేశారు. సుహుల్దేవ్, బల్దేవ్, దల్దేవ్ వంటి పాసీ హీరోల ఉత్సవాలను నిర్వహించారు. ఒకప్పుడు వారిని అగ్రవర్ణాలపై పోరాడిన శక్తులుగా కాన్షీరామ్ భావించారు. కాని వారిప్పుడు జాతీయవాద, హిందూత్వశక్తులుగా మారారు. అంతేకాక జాతవేతర దళితులు, యాదవేతర ఓబీసీల్లో కూడా ఆర్ఎస్ఎస్ పనిచేస్తోంది. గుజరాత్ నుంచి త్రిపుర వరకు ఆదివాసీలు, సంచార జాతుల్లో కూడా పనిచేస్తోంది. యూపీ, రాజస్థాన్, ఎంపీ, ఛత్తీస్‌గఢ్, జార?ండ్ రాష్ట్రాల్లో అత్యధిక ఓట్లు లభించేందుకు అదే కారణం. వారి చరిత్రను, గుర్తింపును, సాంస్కృతిక చిహ్నాలు, సంకేతాలను వేదాలు, పురాణాల్లో గాథలకు, వ్యక్తులకు ముడిపెట్టి దేశం జాతి ప్రయోజనాలు అన్న భావనను ప్రవేశపెట్టేందుకు సంఘ్ చేస్తున్న కృషి అంతా ఇంతా కాదు.అగ్రవర్ణాలను బీజేపీ వైపు తిప్పుకోవడం పెద్ద కష్టం కాదు యూపీ, బిహార్‌లో దళితులు, ఓబీసీలను హిందూత్వ పరిధిలో ఇముడ్చుకోవడం ఆర్ఎస్ఎస్ బీజేపీ ఒక సవాలుగా తీసుకున్నాయి. సోషలిస్టు రాజకీయాలు విఫలమయ్యాక వారి పని కొంత సులువైంది. షెడ్యూల్డు కులాలు, బీసీల ఓట్లను సమీకరించేందుకు ఉత్తరప్రదేశ్‌లో అప్నాదళ్, సుహుల్దేవ్ భారతీయ సమాజ్ వంటి పార్టీలతోనూ, బిహార్ నితీశ్ కుమార్, రాంవిలాస్ పాశ్వాన్ వంటి వ్యక్తులతోనూ బీజేపీ పనిచేసేందుకు ఆర్ఎస్ఎస్ ప్రోద్బలమే కారణమని వేరే చెప్పనక్కర్లేదు. రాజ్యాంగాన్ని కూడా బీజేపీ, ఆర్ఎస్ఎస్ గౌరవించే ప్రయత్నం చేస్తున్నాయి. 'ఇది మన రాజ్యాంగం' అని గోల్వాల్కర్ అన్న మాటల్ని రాంమాధవ్ గుర్తు చేశారు.కాని ఈ మార్పు ప్రజల జీవితాల్లో, ఆలోచనా విధానంలో, ఎంత మేరకు మార్పు తీసుకువచ్చిందన్నదే ప్రధానం. సంఘ్ ఎంత ప్రయత్నించినా ప్రజల్లో కుల అస్తిత్వాలను చెరిపివేయడం అంత సులభం కాదని తెలుస్తోంది. తాను నిలబెట్టిన ప్రభుత్వంపై నైతిక ఆధిపత్యం చలాయించడం కూడా అంత సులభం కాదని స్పష్టమవుతోంది. గత కొంతకాలంగా సామాజిక న్యాయం అజెండాగా కాంగ్రెస్, ఇతర ప్రతిపక్షాలు పనిచేస్తున్న విషయాన్ని విస్మరించలేము. గవాయ్‌పై దాడి, పూరన్ కుమార్ ఆత్మహత్య వంటి సంఘటనలు ప్రతిపక్షాల సామాజిక న్యాయ అజెండాకు తోడ్పడతాయనడంలో అతిశయోక్తి లేదు. కుల రాజకీయాలే ప్రధానమైన బిహార్ ఎన్నికల్లో ఈ ప్రభావం ఎంతమేరకు ఉంటుందో ఇప్పుడే చెప్పలేము కాని హిందూత్వ పరిధిలోకి అణగారిన వర్గాలను తీసుకువచ్చేందుకు ఆర్ఎస్ఎస్ చేసిన కష్టం వృథా పోకుండా చూసుకోవాల్సిన బాధ్యత బీజేపీపై ఉన్నది.

# బిసి ఐకాస ధర్నాకు సంపూర్ణ మద్దతు

మొదటి పేజీ తరువాయి

తెలంగాణ ఉద్యమం మాదిరే, సమస్యను ఢిల్లీ దాకా తీసుకువెళ్లి తెలంగాణ సాధించుకున్నట్లుగానే బీసీ రిజర్వేషన్లను సాధించుకుందాం. 18వ తేదీన బీసీ సంఘాలు నిర్వహించే బంద్‌కు మా పార్టీ మద్దతు ఇస్తుంది అని కేటీఆర్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రయత్నం మంచిది కాదు అని కేటీఆర్ హితవు పలికారు. పూటకో మాటతో బీసీలను మోసం చేస్తున్న కాంగ్రెస్ సర్కార్‌పై కేటీఆర్ నిప్పులు చెరిగారు. 2004లో ఆర్ కృష్ణయ్యను తీసుకొని ప్రధానమంత్రి దగ్గరకి వెళ్లి కేసీఆర్ మూడు విషయాలు చెప్పారు. ఒకటి దేశంలో ఓబీసీ మంత్రిత్వ శాఖ పెట్టాలి, రెండు జనాభాకి అనుగుణంగా రాష్ట్రాలకు రిజర్వేషన్లు పెంచుకునే వెసులుబాటు కల్పించాలి, మూడు చట్టసభలో బీసీలకు రిజర్వేషన్లు కావాలని కేసీఆర్ అడిగారు. భారత దేశ స్థాయిలో ఈ మూడు అంశాల మీద మాట్లాడిన మొట్టమొదటి నాయకుడు కేసీఆర్ అని కేటీఆర్ గుర్తు చేశారు. బీసీ రిజర్వేషన్లపైన మా పార్టీ విధానాన్ని చాలా స్పష్టంగా మా పార్టీ చెప్పింది. గతంలో శాసనసభలో రెండుసార్లు రిజర్వేషన్ల కోసం తీర్మానం చేసి పంపించింది. కానీ కాంగ్రెస్ పార్టీ లెక్క ప్రచారం చేసుకోలేదు. కామారెడ్డి డిక్లరేషన్‌లో భాగంగా రిజర్వేషన్లు పెడతామని శాసనసభలో చెప్పినప్పుడు మేము ఆ పార్టీ తరఫున మద్దతు ఇచ్చాము. బీసీ రిజర్వేషన్లకు సంబంధించిన అంశంలో కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తున్న తీరు మంచిది కాదు. కాంగ్రెస్ పార్టీ బీసీ రిజర్వేషన్ల పైన ఐదు రకాలుగా మాట్లాడుతోంది. రాజ్యాంగ సవరణ ద్వారా, పార్టీ తరఫున రిజర్వేషన్లు ఇస్తామని, ఆర్డినెన్స్ ద్వారా, బిల్లు ద్వారా, మరోసారి రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయిన తర్వాతనే బీసీ రిజర్వేషన్లు వస్తాయని చెప్పారు. ఇన్ని రకాలుగా మాటలు మార్చిన కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధిని మేము తప్పకుండా ప్రశ్నిస్తూనే ఉంటామని కేటీఆర్ స్పష్టం చేశారు. బీసీ రిజర్వేషన్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నన్ని రోజులు, ఆయన నాయకత్వంలో రానే రావు. కాంగ్రెస్ పార్టీ మెడలు వంచి బలహీన వర్గాలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేదాకా నిలదీస్తూనే ఉంటాము. బీసీ డిక్లరేషన్లు ఇస్తామని చెప్పిన లక్ష కోట్ల బడ్జెట్ నుంచి మొదలుకొని బీసీ సబ్‌ఎ÷-లాన్ వంటి హామీలపైన నిలదీస్తూనే ఉంటాము. కాంగ్రెస్ తెచ్చిన 42 శాతం రిజర్వేషన్ కేవలం స్థానిక సంస్థల కోసం తీసుకువచ్చారు కానీ, విద్య, ఉపాధికి సంబంధించిన రిజర్వేషన్ల వాటా మిగిలిన అన్ని రంగాల్లో రావాల్సిన అవసరం ఉన్నది. కాంట్రాక్టులనుంచి మొదలుకొని అన్నింటికి సంబంధించిన వాటిలో 42 శాతం వాటా రావాలి అని బీసీ సమాజం డిమాండ్ చేయాలి అని కేటీఆర్ సూచించారు. కాంగ్రెస్ పార్టీ చేతిలో ఉన్నటువంటి కార్యక్రమాల అమలుపైన మనం నిలదీయాల్సిన అవసరం ఉన్నది. బీసీ సంఘాలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నిటి పైన నిలదీయాలని విజ్ఞప్తి చేస్తున్నాను. విద్య, ఉపాధి వంటి 42 శాతం రిజర్వేషన్ అన్ని రంగాల్లో గనక ఇస్తే లక్షల మంది బీసీ బిడ్డలకు లాభం జరుగుతుంది. బీసీ రిజర్వేషన్ల అంశంలో చిత్తశుద్ధి లేని శివపూజలాంటివి. రేవంత్ రెడ్డికి బీసీల అంశంలో ఎలాంటి చిత్తశుద్ధి లేదు. రాహుల్ గాంధీ, మోడీ ఇద్దరూ కలిసి ఒక్క మాట అంటే ఒక్క నిమిషంలో బీసీ రిజర్వేషన్ల అంశం తేలిపోతుంది. ఇండియా, ఎన్డీఏ రెండు కూటములు కలిస్తే బీసీ రిజర్వేషన్ బిల్లు వెంటనే చట్టంగా మారుతుందన్నారు. పార్లమెంటులో బిల్లు పెడితే కచ్చితంగా బీసీ రిజర్వేషన్ల కోసం బలమైన ఉద్యమాన్ని నిర్మిస్తామని ఆర్.కృష్ణయ్య తెలిపారు. ప్రజా ఉద్యమాలు బలంగా జరిగితేనే ప్రభుత్వాలు, పార్టీలు స్పందిస్తాయన్నారు. 'ఎస్సీ వర్గీకరణ కోసం ఉద్యమం దశాబ్దాలు నడిచింది. అన్నాదమ్ముల మధ్య వాటాలు ఎప్పటికైనా పంచాల్సిందే. బీసీలకు రిజర్వేషన్లు పెంచడం ఎప్పటికైనా తప్పదు. ప్రజల మధ్య విభేదాలు పెరగకముందే సామరస్యంగా పరిష్కరించాలి. బీసీ రిజర్వేషన్ల కోసం అన్ని పార్టీలు సహకరించాలి' అని పిలుపునిచ్చారు.

## కామారెడ్డి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

మొదటి పేజీ తరువాయి

భిక్కనూరు మండలం జంగంపల్లి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. 44వ జాతీయ రహదారిపై రాంగ్ రూట్లో వచ్చిన టిప్పర్, స్కూటీని ఢీకొట్టింది. ఈ ఘటనలో ముగ్గురు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందగా.. ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు.

పోలీసుల కథనం ప్రకారం.. భిక్కనూరు మండలం జంగంపల్లి వద్ద ఉన్న 44వ జాతీయ రహదారిపై ఎలక్ట్రిక్ స్కూటీపై నలుగురు ప్రయాణిస్తున్నారు. అదే సమయంలో రాంగ్ రూట్లో వచ్చిన టిప్పర్ స్కూటీని ఢీకొట్టింది. దీంతో 3 సంవత్సరాల బాలుడు, మహిళ, వృద్ధుడు అక్కకక్కడే మృతి చెందగా.. ఆరు నెలల పాప పరిస్థతి విషమంగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఆ పాపను కామారెడ్డి ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

## జూబ్లీహిల్స్ ఉపఎన్నిక.. నామినేషన్ దాఖలు చేసిన మాగంటి సునీత

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: జూబ్లీహిల్స్ ఉపఎన్నికకు భారత రాష్ట్ర సమితి అభ్యర్థిగా మాగంటి సునీత నామినేషన్ దాఖలు చేశారు. షేక్‌పేట తహసీల్దార్ కార్యాలయంలో ఆమె నామపత్రాలు సమర్పించారు. ఆమె వెంట పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, నేతలు, కార్యకర్తలు ఉన్నారు. అనారోగ్య కారణాలతో ఈ ఏడాది జూన్ 8న ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ కన్నుమూశారు. ఆయన మృతితో జూబ్లీహిల్స్‌లో ఉప ఎన్నిక అనివార్యమైంది. దీంతో మాగంటి గోపీనాథ్ సతీమణి సునీతకు భారత రాష్ట్ర సమితి బీఫామ్ ఇచ్చింది. నవంబర్ 11న పోలింగ్, 14న కౌంటింగ్ ఉండనుంది.

## తెలంగాణ మంత్రి శ్రీధర్ బాబుకు అరుదైన గౌరవం

మొదటి పేజీ తరువాయి



హైదరాబాద్: తెలంగాణ ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి డి.శ్రీధర్ బాబుకు అరుదైన గౌరవం దక్కింది. లైఫ్ సైన్సెస్ రంగంలో 'ఆసియా-పసిఫిక్' ప్రాంతంలో ప్రతిష్టాత్మకంగా పరిగణించే 'ఆస్‌బయోటెక్ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ 2025'లో ఆయన కీలకోపన్యాసం చేయనున్నారు. ఆస్ట్రేలియా కాన్సుల్ జనరల్ హిల్లరీ మెక్‌గీచీ ఈ మేరకు ఆహ్వానం పలికారు. దేశంలో ఈ గౌరవం దక్కిన ఏకైక మంత్రి శ్రీధర్ బాబు కావడం గమనార్హం. ఈ నెల 21 నుంచి 24 వరకు ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్‌లో సదస్సు జరగనుంది. ఈ రెండేళ్లలో లైఫ్ సైన్సెస్ రంగం సాధించిన పురోగతిపై మంత్రి శ్రీధర్ బాబు ప్రసంగించనున్నారు. తెలంగాణలో ఈ రంగంలో అనుకూలతలు, అవకాశాలపై మాట్లాడనున్నారు. రాష్ట్రానికి కొత్త పెట్టుబడులు తీసుకొచ్చే అవకాశం ఆయనకు దక్కింది.

# త్వరలో వందేభారత్ 4.0: కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్

మొదటి పేజీ తరువాయి

భారతదేశపు సెమీ-హై-స్పీడ్ రైళ్ల జాబితాలో తర్వాత వర్షన్ రానుంది. వందేభారత్ 4.0 ను అభివృద్ధి చేయనున్నట్లు రైల్వేమంత్రి అశ్వినీ వైష్ణవ్ బుధవారం ప్రకటించారు. ఎగుమతి గిరాకీలకు అనుగుణంగా దాని రూపకల్పన ఉంటుందని వెల్లడించారు. రైళ్ల ఆధునిక సాంకేతికత విషయంలో దేశాన్ని గ్లోబల్ సప్లయిర్‌గా మార్చేదిశగా ఇది కీలక అడుగు కానుందని వెల్లడించారు.

సీఐఐ ఇంటర్నేషనల్ రైల్ కాన్ఫరెన్స్‌లో కేంద్రమంత్రి మాట్లాడారు. మోదీ ప్రభుత్వం రైల్వేల అభివృద్ధిపై బలంగా దృష్టి సారించిందని వెల్లడించారు. 11 ఏళ్లలో 35,000 కిలోమీటర్ల మేర రైల్వే ట్రాక్‌ల నిర్మాణం జరిగిందని చెప్పారు. జపాన్ బుల్లెట్ రైల్ నెట్‌వర్క్ మాదిరిగానే హైస్పీడ్ ప్యాసింజర్ రైల్ కారిడార్‌ను అభివృద్ధి చేయాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు చెప్పారు. గరిష్ఠంగా గంటకు 350 కి.మీ వేగంతో రైలు ప్రయాణించేలా వాటి డిజైన్ ఉంటుందని తెలిపారు.

## 'పేరు' తెచ్చిన పొరబాటు.. ఆ కంపెనీలోకి రూ.4300 కోట్లు!

మొదటి పేజీ తరువాయి

దక్షిణ కొరియాకు చెందిన ఎలక్ట్రానిక్స్ దిగ్గజం ఎల్‌జీ అనుబంధ సంస్థ ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ మంగళవారం స్టాక్‌మార్కెట్‌లో అరంగేట్రం చేసిన సంగతి తెలిసిందే. ఐపీఓలో భాగంగా నిర్ణయించిన ఇష్యూ ధరకంటే.. 50 శాతం ప్రీమియంతో దలాల్ స్ట్రీట్‌లో లిస్ట్ అయింది. రూ.15 వేల కోట్లను సమీకరించే లక్ష్యంతో గతవారం ఎల్‌జీ ఈ ఐపీఓ ను తీసుకువచ్చింది. ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని త్వరపడిన పలువురు పెట్టుబడిదారులు షేర్లను కొనుగోలు చేశారు. ఇక్కడే వారు 'ఎల్‌జీ' పేరు విషయంలో గందరగోళానికి గురయ్యారు. దీంతో పొరబాటుగా తమిళనాడులోని కోయంబత్తూర్‌కు చెందిన ఎల్‌జీ బాలకృష్ణన్ అండ్ బ్రోస్ కంపెనీ షేర్లు భారీగా కొన్నారు. ఆ ఫలితంగా ఆ కంపెనీ షేరు విలువ ఒక్కరోజే 15 శాతం పెరిగింది. ఒక దశలో అప్పర్ సర్క్యూట్‌ను తాకింది.

టాటా మోటార్స్ షేరు నిజంగానే 40% తగ్గిందా?

మార్కెట్ గణాంకాల ప్రకారం.. ఎల్‌జీ బాలక్రిష్ణన్ సంస్థలో మదుపర్లు పెట్టిన పెట్టుబడుల విలువ రూ.4,327 కోట్లు. సోమవారం 1,390 వద్ద ముగిసిన షేరు ధర.. నిన్న రూ.1600కు పెరిగి, 52 వారాల గరిష్ఠానికి చేరింది. కోయంబత్తూర్ కేంద్రంగా 1937లో ప్రారంభమైన ఈ సంస్థ.. ఆటోమోటివ్ చైన్స్, స్ప్రాకెట్లు తయారు చేస్తోంది. ఆటో కాంపోనెంట్ సెక్టార్‌లో ఇది పేరున్న కంపెనీనే అయినప్పటికీ.. ఈ స్థాయిలో షేర్ హోల్డర్ల సంఖ్య పెరగడం గతంలో ఎన్నడూ లేదు. రోజుకు సగటున 31,400 షేర్ హోల్డర్ల సంఖ్య ఉండగా.. మంగళవారం ఆ సంఖ్య 6.84 లక్షలకు చేరింది.

ఇన్వెస్టర్ల తొందరపాటే ఈ కొనుగోళ్ల జోరుకు కారణమని మార్కెట్ విశ్లేషకులు వెల్లడించారు. ఇక వారు తమ తప్పును గుర్తించి సొమ్మును వెనక్కి తీసుకోవడంతో నేడు షేరు ధర రూ.1,362 వద్ద ముగిసింది. గతంలోనూ ఇలా పేరుతో గందరగోళానికి గురైన సందర్భం ఒకటి చోటుచేసుకుంది. టాటా మోటర్స్ షేర్లకు బదులుగా టాటా మోటార్స్ డీవీఆర్ స్టాక్స్‌ను కొనుగోలు చేశారు. దాంతో అవి భారీగా పెరిగాయి.

## కరూర్ తొక్కిసలాట..

### విజయ్ ఆలస్యంగా రావడమే కారణం: స్టాలిన్

మొదటి పేజీ తరువాయి

టీవీకే పార్టీ అధ్యక్షుడు విజయ్ కరూర్‌లో నిర్వహించిన ప్రచార ర్యాలీ తీవ్ర విషాదాన్ని నింపిన సంగతి తెలిసిందే. ఈ ఘటనపై తాజాగా తమిళనాడు అసెంబ్లీలో చర్చజరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ టీవీకే పార్టీతో పాటు విజయ్‌ను ఉద్దేశిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. ర్యాలీకి విజయ్ ఆలస్యంగా రావడమే తొక్కిసలాట కు ప్రధాన కారణమని పేర్కొన్నారు.

అసెంబ్లీలో స్టాలిన్ మాట్లాడుతూ.. కరూర్ తొక్కిసలాట ఘటన తమిళనాడు మొత్తాన్ని కలచివేసిందన్నారు. ఈ సందర్భంగా మృతుల కుటుంబాలకు ఆయన సానుభూతి వ్యక్తం చేశారు. టీవీకే షెడ్యూల్ తప్పిదాలే ఘటనకు కారణమన్నారు. ర్యాలీకి విజయ్ మధ్యాహ్నం వస్తారంటూ పార్టీ పేర్కొనగా.. ఆయన ఏడు గంటల తర్వాత వచ్చారని వెల్లడించారు. అప్పటికే పెద్ద ఎత్తున జనం గుమిగూడారన్నారు. ప్రచార వాహనం జనంలోకి వెళ్తుండగా.. గందరగోళం నెలకొనడంతో పాటు ఊపిరాడని కారణంగా తొక్కిసలాట చోటుచేసుకుందన్నారు. విజయ్ ఆలస్యమే తొక్కిసలాటకు ముఖ్యకారణమన్నారు. ఈ క్రమంలో కొందరు జనరేటర్ ఉన్న గదిలోకి ప్రవేశించి దాన్ని నిలిపివేశారన్నారు. తాగునీటితో సహా సరైన ప్రాథమిక సౌకర్యాలు కల్పించడంలో టీవీకే విఫలమైందని విమర్శించారు.

ఇళయరాజా స్టూడియో, విదేశీ ఎంబసీలకు బాంబు బెదిరింపులు

క్షతగాత్రులకు సాయం చేసేందుకు అత్యవసర సేవల సిబ్బంది ప్రయత్నిస్తుండగా.. టీవీకే కార్యకర్తలు రెండు అంబులెన్స్‌లపై దాడి చేశారన్నారు. దాడులకు సంబంధించి ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసినట్లు వెల్లడించారు. తొక్కిసలాట ఘటనకు సంబంధించిన దర్యాప్తును సీబీఐకి అప్పగిస్తూ సుప్రీం కోర్టు ఆదేశించిన విషయాన్ని స్టాలిన్ ప్రస్తావించారు. ఇక, స్టాలిన్ మాట్లాడుతుండగా.. ప్రచార ర్యాలీకి అసలు అనుమతులు ఎలా ఇచ్చారంటూ ప్రతిపక్షాలు దుయ్యబట్టాయి.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక.. భాజపా అభ్యర్థి ఖరారు

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికకు అభ్యర్థిని భాజపా ప్రకటించింది. లంకల దీపక్‌రెడ్డి పేరు ఆ పార్టీ అధిష్ఠానం ఖరారు చేసింది. ఈ మేరకు పార్టీ వర్గాలు వెల్లడించాయి.2023 ఎన్నికల్లోనూ దీపక్‌రెడ్డి జూబ్లీహిల్స్ భాజపా అభ్యర్థిగా పోటీ చేశారు. ప్రస్తుతం హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడిగా ఉన్నారు. అనారోగ్య కారణాలతో ఈ ఏడాది జూన్ 8న BRS ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ కన్నుమూశారు. ఆయన మృతితో ఉప ఎన్నిక అనివార్యమైంది. నవంబర్ 11న పోలింగ్ నిర్వహించి 14న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.ద

## సంగారెడ్డి జిల్లాలో భారీగా గంజాయి పట్టివేత

మొదటి పేజీ తరువాయి

మునిపల్లి: సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం కంకోల్ టోల్‌ప్లాజా వద్ద పోలీసులు భారీగా గంజాయిని పట్టుకున్నారు. మునిపల్లి ఎస్సై రాజేశ్ నాయక్ తెలిపిన వివరాల ప్రకారం.. ఒడిశా నుంచి మహారాష్ట్రకు గంజాయి తరలిస్తున్నట్లు పోలీసులకు విశ్వసనీయ సమాచారం అందింది. ఈమేరకు కంకోల్ టోల్‌ప్లాజా వద్ద వాహన తనిఖీలు నిర్వహించారు. రెండు వాహనాల్లో తరలిస్తున్న 260 కిలోల గంజాయి పొట్లాలను స్వాధీనం చేసుకున్నారు. నిందితులు పారిపోయేందుకు యత్నించగా.. నలుగురిని వెంబడించి అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడిన గంజాయి విలువ బహిరంగ మార్కెట్‌లో రూ.1.30 కోట్లు ఉంటుందని పోలీసులు అంచనా వేశారు. వాహనాలను స్వాధీనం చేసుకొని, నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# రాతి కట్టడాలకే ప్రాధాన్యత ఇవ్వండి..

- కాంక్రీట్ సిమెంట్ వాడితే సహించేది లేదు
- భక్తుల మనోభావాలను గౌరవించండి
- శైలజ రామయ్యర్ కు బిఆర్ఎస్ నాయకుల వినతి



**కరపత్రం ప్రతినిధి వేములవాడ**
ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి సన్నిధిలో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో రాతి కట్టడాలకే అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, కాంక్రీట్ సిమెంట్ వాడితే సహించేది లేదని, భక్తుల మనోభావాలకు ప్రాధాన్యత ఇవ్వాలని బుధవారం బిఆర్ఎస్ నాయకులు వేములవాడ రాజన్న సన్నిధికి విచ్చేసిన దేవాదాయ శాఖ కమిషనర్ & ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాదాద్రి పుణ్యక్షేత్రం తరహాలోనే రాజన్న క్షేత్రంలో కృష్ణ శిలలు, నల్ల రాతి కట్టడాలు వాడాలని ఈ విధంగా కట్టడాలు నిర్మిస్తే వచ్చే భక్తులకు ఆలయంలో ఎంతో ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొంటుందని, భక్తి భావం పెంపొందుతుందని, కాంక్రీట్ సిమెంట్ వాడితే ఆలయ ప్రాసస్యం చరిత్ర దెబ్బ తింటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు & మాజీ కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, మారం కుమార్, సిరిగిరి చందు,జోగిని శంకర్, గోలి మహేష్ ఉన్నారు.

# కోరా ,జాన్సన్ ఎ.ఎన్.సి. పాటశాలలో ఘనంగా అబ్దుల్ కలాం పుట్టినరోజు వేడుకలు.



**కరపత్రం ప్రతినిధి కరీంనగర్ అక్టోబర్ 15**
మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా అబ్దుల్ కలాం పుట్టినరోజుని పురస్కరించుకొని నగరంలోని కోర జాన్సన్ పాటశాలలో ప్రపంచ విద్యార్థుల దినోత్సవాన్ని ఈ సందర్భంగా జరుపుకున్నారు. ఈ సంధర్భంగా విద్యార్థిని, విద్యార్థులు అబ్దుల్ కాలం వేషధారణలో ఆయన బాల్యం చదువు , తాను చేసిన వివిధ శాస్త్రీయ ఆవిష్కరణలు కళ్లకు కట్టినట్లుగా నాటికలు నృత్యాలు ప్రదర్శించారు.ఈ సందర్భంగా చైర్మన్ మహిపాల్ రెడ్డి డైరెక్టర్లు వరప్రసాద్, రాంరెడ్డి, సింహాచలం హరికృష్ణ, వంగల సంతోష్ రెడ్డి అబ్దుల్ కలాం ఫోటో కి పూలమాలలతో నివాళులు అర్పించి కార్యక్రమాన్ని ముందుగా ఆరంభించారు.తధుపరి డైరెక్టర్లు హరికృష్ణ, సంతోషరెడ్డిలు మాట్లాడుతు ప్రపంచ విద్యార్థుల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకి శుభకాంక్షలు తెలిపి అబ్దుల్ కాలం దేశానికి చేసిన సేవ గురించి విద్యార్థులకి స్పూర్తిధాయకంగా నిర్వహించిన కార్యక్రమల గురించి విద్యార్థులకి వివరించి ప్రతి విద్యార్థి అబ్దుల్ కాలం అంతా గొప్పవారు కావాలి అని ఆయన నిర్వహించిన పాత్రల గురించి కొనియాడారు.నేటీ విద్యార్థే రేపటి విజ్ఞాన వేత్థా అని పెర్కోని చివరగా ప్రతి విద్యార్థి అబ్దుల్ కలాం ని ఆదర్శంగా తీసుకోవాలని పెర్కొన్నారు.

# ఎన్టిపిసి అధికారులతో అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే సమావేశం



**కరపత్రం ప్రతినిధి గోదావరిఖని అక్టోబర్ 15:**
రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ ఎన్టీపీసీ జ్యోతి భవన్‌లో ఎన్టీపీసీ అధికారులతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రామగుండం నియోజకవర్గంలోని ఎన్టిపిసి పరిసర ప్రాంతాల్లో రోడ్లు, డ్రైన్లు, వీధి లైట్లు, ఇతర అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్ష చేశారు. అధికారులు చేపట్టిన పనుల వివరాలు సవివరంగా తెలుసుకుని, పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని మౌలిక వసతులు సమర్థవంతంగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీపీసీ సీనియర్ అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ బై ఎలక్షన్స్ లో కోర్డినేటర్ గా మొహమ్మద్ తాజుద్దీన్ నియామకం.



హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు 103 వ డివిజన్ బోరబండ కు కాంగ్రెస్ పార్టీ మైనారిటీ జిల్లా చైర్మన్ మహమ్మద్ తాజుద్దీన్ నియమించడం జరిగింది. కాంగ్రెస్ మైనారిటీ నేషనల్ చైర్మన్ ఎంపీ ఇమ్రాన్ ప్రతాప్ ఘరీ ఆదేశానుసారం కాంగ్రెస్ మైనారిటీ డిపార్ట్మెంట్ నేషనల్ కోర్డనేటర్ తెలంగాణ ఇంచార్జ్ షేకిల్ నవాజ్ నియమించడం జరిగింది .జూబ్లీహిల్స్ అసెంబ్లీ నీ ఏడు డివిజన్స్ గా విభజించి ఇందులో భాగంగా ఒక డివిజన్ 103 వ బోరబండ నాయకులతో ప్రచారం చేసే విధంగా ముస్లిం మైనారిటీ లు అధికంగా ఉన్న డివిజన్స్ కు , అక్కడి స్థానిక ముస్లింస్ నాయకుల కోర్డినేటర్ , ఒబ్జర్వర్ గా ప్రచారం బాధ్యత అప్పగిచడం జరిగిందనీ ,నన్ను నమ్మి నాకు జూబ్లీహిల్స్ ఎలక్షన్స్ ప్రచార బాధ్యత కోర్డనేటర్ & ఓబ్జర్వర్ నియమించినదుకు ఇమ్రాన్ ప్రతాప్ ఘరీ ఇంచార్జ్ షేకిల్ ,నవాజ్ టీపీసీసీ ప్రెసిడెంట్ బొమ్మ మహేష్ కుమార్ పేరు నిలుచే విధంగా ప్రచారం చేసి , బాధ్యత అప్పగించిన డివిజన్ లొ మెజారిటీ వచ్చేవిధం కృషి చేస్తానని మొహమ్మద్ తాజోద్దీన్ తెలిపారు.

# పాడిపశువులకు ఏడవ విడ తలో భాగంగా గాలికుంటు టీకాలను ఇవ్వడం జరుగుతుంది.

- పాడి పశువుల రైతులు సహకరించాలి
- మీ పశువుల ఆరోగ్యమే మా కర్తవ్యం
- వెల్దుర్తి పశు శాఖ వైద్యురాలు రేఖా రసజ్ఞ







**కరపత్రం ప్రతినిధి వెల్దుర్తి మాసాయిపేట అక్టోబర్ 15**
మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం లోని పాడి పశువుల కు ఈనెల 15వ తేదీ నుండి నవంబర్ 14వ తేదీ వరకు వెల్దుర్తిపశువులకు ఏడవ విడత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడం జరుగుతుందని మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో పశువులకు ఏడవ విడత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడం జరుగుతుందని వెల్దుర్తి మండల పశువు శాఖ వైద్యురాలు రేఖా రసజ్ఞ తెలియజేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల వ్యాప్తంగా గోజాతి పశువులు 1400 గేదజాతి పశువులు 4,800ల పాడి పశువుల రైతులు పశువులకు కచ్చితంగా గాలికుంటు ఈకాలనుగాలికుంటు టీకాలను వేయించాలని వేయించాలని వెల్దుర్తి మండల వ్యాప్తంగా మూడు గ్రూపులుగా ఏర్పాటు చేయడం జరిగిందనితి గ్రామంలో ఉన్నటువంటి పశువులకు టీకాలు ఇవ్వడం జరుగుతుందని పాడి పశువుల యజమానులు పశువుల ఆరోగ్యంగా ఉండాలంటే పీకాలను తప్పనిసరి వేయించాలని గ్రామంలోకి వచ్చిన తమ పశు వైద్య ఆరోగ్య శాఖ సిబ్బందికి సహకరించి మీ యొక్క పశువుల ఆరోగ్యాలను కాపాడుకోవాలని ఆమెన్మీ యొక్క పశువుల ఆరోగ్యాలను కాపాడుకోవాలని ఆమె తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాశువైద్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు

# క్యాన్సర్తో సహా అన్ని వ్యాధుల చికిత్సకు ఐర్ ఉత్తమ ఎంపిక. షో ద హాస్పిటల్ డాక్టర్ శ్రీహరిష్



**కరపత్రం ప్రతినిధి కరీంనగర్ అక్టోబర్ 15**
ఇంటర్వెన్షనల్ రేడియాలజీ అధునాతన ఇమేజింగ్ ద్వారా మార్గనిర్దేశం చేయబడిన ఖచ్చితమైన, కనిష్ట ఇన్వాసివ్ చికిత్సలను అందించగల సామర్థ్యం కారణంగా ప్రజాదరణ పొందుతోందనీ,దీని ఫలితంగా సాంప్రదాయ శస్త్రచికిత్సతో పోలిస్తే వేగంగా కోలుకునే సమయం, తక్కువ ప్రమాదాలు, ఖర్చు సమర్థత లభిస్తాయి అనీ ,ఈ ఖచ్చితత్వం నిపుణులు కనీస గాయంతో నిర్దిష్ట ప్రాంతాలను లక్ష్యంగా చేసుకోవడానికి అనుమతిస్తుందనీ ,క్యాన్సర్ నుండి వాస్కులర్ వ్యాధుల వరకు విస్తృత శ్రేణి పరిస్థితులకు చికిత్స చేస్తుందని హైదరాబాద్ సోమాజిగూడ యశోద హాస్పిటల్ ఇంటర్వెన్షనల్ న్యూరో రేడియాలజిస్ట్ డాక్టర్ శ్రీ హరీష్ అన్నారు.బుధవారం కరీంనగర్ పట్టణంలోని యశోద హెల్త్ సెంటర్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ శ్రీ హరీష్ మాట్లాడుతూ శస్త్రచికిత్సా విధానాలలో సహాయక పాత్ర పోషించడంతో పాటు, చికిత్సలో మూడవ శ్రేణిగా ఉద్భవించిన ఇంటర్వెన్షనల్ రేడియాలజీ ,బ్రెయిన్ స్ట్రోక్, క్లాటింగ్, రక్తస్రావం, క్యాన్సర్లు, గర్భాశయ రక్తస్రావం, వెరికోస్ వెయిన్స్ మొదలైన వాటి చికిత్సలో అద్భుతాలు చేయగలదని అన్నారు. ఐర్ అనేది కాలేయం, మూత్రపిండాలు, మెదడు, గర్భాశయం, గుండె, ఊపిరితిత్తులు , మరిన్నింటికి చేరుకునే పూర్తి చికిత్సా ఎంపిక అని ఆయన అన్నారు.ఉదాహరణకు అధిక రక్తస్రావం, గర్భాశయ రక్తస్రావం లేదా ప్రసవానంతర రక్తస్రావం జరిగినప్పుడు, గర్భాశయాన్ని తొలగించడం మాత్రమే ఏకైక ఎంపిక అని ఆయన అన్నారు. అయితే, ఐ ర్ తో మనం చీలిక యొక్క ఖచ్చితమైన ప్రదేశాన్ని యాక్సెస్ చేసి దానిని మూసివేయగలమని ఆయన అన్నారు. రేడియాలజీకి అత్యాధునికత ఉన్న అనేక సందర్భాలు ఉన్నాయనీ ,అన్ని సందర్భాల్లో కాకపోయినా పెద్ద శస్త్రచికిత్స అవసరాన్ని నిరోధించవచ్చనీ,

ఇంటర్వెన్షనల్ రేడియాలజీ చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని , ప్రపంచంలో ప్రముఖంగా ఉందని, లీక్ అవుతున్న రక్తనాళాన్ని ప్లగ్ చేయడం, మూసుకుపోయిన నాళాన్ని తెరవడం లేదా ఇరుకైన నాళాన్ని విస్తరించడం, చీలికను మరమ్మతు చేయడం, బృహద్ధమనిని ఇరుకైన , నిరోధించడం, మెదడు స్ట్రోక్ గడ్డను పగిలిపోవడం మొదలైనవి స్పెషాలిటీలో భాగమని కూడా ఆయన అన్నారు. ఖచ్చితమైన చికిత్సతో ప్రోస్టేట్ క్యాన్సర్తో సహా వివిధ రకాల క్యాన్సర్ చికిత్సకు ఇంటర్వెన్షనల్ రేడియాలజీ ఉత్తమ ఎంపిక అని కూడా ఆయన అన్నారు.ప్రధాన శస్త్రచికిత్సలు లేకుండా ఖచ్చితమైన, కనిష్ట ఇన్వాసివ్ చికిత్సలతో ఇంటర్వెన్షనల్ రేడియాలజీ ప్రజాదరణ పొందుతోందని యశోద హాస్పిటల్ డాక్టర్ శ్రీ హరీష్ తెలిపారు.

# కార్యకర్తల అభిప్రాయం, సూచనల మేరకే జిల్లా అధ్యక్షుని ఎన్నిక

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్





**కరపత్రం ప్రతినిధి వేములవాడ**
కార్యకర్తల అభిప్రాయం, సూచనల మేరకే రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుని ఎన్నిక ఉంటుందని ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ తెలిపారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ పునర్నిర్మాణంలో భాగంగా ఏఐసీసీ పిలుపు మేరకు సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా నూతన జిల్లా అధ్యక్ష నియామకం కొరకు వేములవాడ పట్టణంలో మహాలింగేశ్వర గార్డెన్స్ లో వేములవాడ నియోజకవర్గ, బ్లాక్ స్థాయి కాంగ్రెస్ పార్టీ సమావేశంలో ముఖ్య అతిథిగా ఏఐసీసీ అబ్జర్వర్ మన్నె శ్రీనివాస్,రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. అనంతరం వేములవాడ నియోజకవర్గ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ నాయకుల కార్యకర్తలతో ముఖాముఖి సమావేశం నిర్వహించి జిల్లా అధ్యక్ష ఎన్నిక అభిప్రాయ సేకరణను ఎఐసిసి అబ్జర్వర్ తీసుకున్నారు. ఈ సందర్భంగా ఏఐసిసి అబ్జర్వర్ మన్నే శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్ష ఎన్నిక పారదర్శకంగా ఉంటుందని, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే,అగ్రనేత రాహులు గాంధీ,కేసీ వేణు గోపాల్ ఏఐసీసీ స్థాయిలో పర్యవేక్షిస్తున్నారని, కార్యకర్తల అభిప్రాయం మేరకు జిల్లా అధ్యక్ష ఎన్నిక ఉంటుందని అన్నారు. ప్రతి ఒక్క కార్యకర్తతో మాట్లాడి వారి నుండి అభిప్రాయం స్వీకరించడం జరుగుతుందని, సంఘటన్ సృజన్ అభియాన్ ముఖ్య ఉద్దేశం కాంగ్రెస్ పార్టీని మరింత పటిష్టంగా బలపరచడమేనని, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకు కాంగ్రెస్ పార్టీ ద్వారానే సమన్యాయం జరుగుతుందని, కాంగ్రెస్ పార్టీలో విభేదాలకు తావు లేకుండా ప్రతి కార్యకర్త నాయకుని అందరి సలహాలు సూచనలు అభిప్రాయాలు తీసుకొని అధ్యక్ష ఎంపిక చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్, సాగరం వెంకటస్వామి, చిలుక రమేష్, పిల్లి కనకయ్య, చంద్రశేఖర్, సాబీర్, విష్ణు ప్రసాద్ తదితరులున్నారు.

# నగర అభివృద్ధి పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- రామగుండం నగరంలో స్థానిక ఎమ్మెల్యేతో కలిసి విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్



**కరపత్రం ప్రతినిధి గోదావరిఖని అక్టోబర్15:**
నగర అభివృద్ధి పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష , స్థానిక ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి రామగుండం నగరంలో విస్తృతంగా పర్యటించారు. గోదావరిఖనిలోని సమ్మక్క సారలమ్మ జాతర గద్దెల అభివృద్ధి పనులు, గోదావరి నది ఒడ్డున ఉన్న స్మశాన వాటిక నిర్మాణ పనులు, రామగుండం మసీదు టర్నింగ్, రామగుండం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, రైల్వే స్టేషన్ ఎదురుగా జరుగుతున్న షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ సమ్మక్క సారలమ్మ గద్దల అభివృద్ధి పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. సింగరేణి, ఆర్ ఎఫ్ సి ఎల్, ఎన్టిపిసి, మున్సిపల్ అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు. గోదావరి నది ఒడ్డున ఉన్న స్మశాన వాటిక అభివృద్ధి పనులను పరిశీలించి కలెక్టర్ పలు సూచనలు చేశారు. నగరంలోని అంబేద్కర్ విగ్రహం ముందు జంక్షన్ అభివృద్ధి, ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణ ప్రతిపాదనలు సమర్పించాలని అన్నారు. మసీదు టర్నింగ్ పాయింట్, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి కావాలని కలెక్టర్ ఆదేశించారు.రామగుండం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. అంతకుముందు రామగుండం మున్సిపల్ కార్యాలయంలో నగర అభివృద్ధి, పారిశుధ్య నిర్వహణ పై సమీక్ష నిర్వహించి అధికారులకు పలు సూచనలు చేశారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో 28 కోట్ల 8 లక్షల రూపాయల డీ.ఎం.ఎఫ్.టీ నిధుల ద్వారా నగరంలో 181 అభివృద్ధి పనులు మంజూరు చేయడం జరిగిందని, వీటికి సంబంధించి టెండర్ల ప్రక్రియ త్వరగా చేపట్టి పనులు గ్రౌండ్ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. రామగుండం నియోజకవర్గ పరిధిలో ఎన్టిపిసి సంస్థ సిఎస్ఆర్ నిధుల ద్వారా 8 కోట్ల 55 లక్షల రూపాయలతో 31 అభివృద్ధి పనులు మంజూరు చేసామని, వీటిలో చాలావరకు నగర కార్పొరేషన్ పరిధిలో ఉన్నాయని, అభివృద్ధి పనులకు నిధులు ఆటంకం లేనందున ఎక్కడ ఆలస్యం కాకుండా త్వరగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకుని వచ్చేలా అధికార యంత్రాంగం పనిచేయాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మున్సిపల్ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కరపత్రం తెలుగు దిన పత్రిక
గురువారం అక్టోబరు 16 2025

# నేరాల నియంత్రణకు సమన్వయంతో, ప్రణాళికా బద్ధంగా చర్యలు చేపట్టాలి

**– రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**





**కరపత్రం ప్రతినిధి గోదావరిఖని అక్టోబర్ 15:** సెప్టెంబర్ నెల నేరా సమీక్షలో భాగంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పోలీస్ అధికారులతో పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా బుధవారం కమిషనరేట్ కార్యాలయములో నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. డిసిపిలు, అడిషనల్ డీసీపీ అడ్మిన్, ఎసిపిలు, ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐలు పాల్గొన్న ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్, డివిజిన్, జోన్లవారిగా పెండింగ్ కేసులకు సంబంధించి నేరస్థుల అరెస్టు, దర్యాప్తు, సాక్ష్యాధారాల సేకరణ, చార్జ్షీట్‌కు సంబంధించి ప్రస్తుత కేసుల స్థితిగతులపై పోలీస్ కమిషనర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా రామగుండము పోలీస్ కమిషనరేట్ పరిధిలో నమోద్కెన గ్రేవ్ కేసులు, మహిళలపై నేరాలు, ఆస్తి నేరాలు, పోక్సో కేసులు, మిస్సింగ్, గంజాయి, సైబర్ క్రైమ్స్, సూసైడ్, రోడ్డు ప్రమాదాల కేసులకు సంబంధించి సమాచారంతో పాటు, గతంలో జరిగిన తప్పిదాలు, భవిష్యత్తులో కేసుల పరిష్కారం కోసం ఏ విధమైన చర్యలు తీసుకోవడం జరిగిందని, మొదల్కెన అంశాలపై పోలీస్ కమిషనర్ పోలీస్ స్టేషన్ వారిగా పోలీస్ అధికారులతో సమీక్షా జరిపారు. అదేవిదంగా నేరాల నియంత్రణ కోసం అధికారులు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై పోలీస్ కమిషనర్ అధికారులతో చర్చించారు. ఈ సందర్బంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్, కేసుల పరిష్కార శాతం పెంచాలి, పాత/దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న (యూఐ, పీటీ) కేసుల త్వరతగతిగన పరిష్కారించాలన్నారు. కేసుల దర్యాప్తులో విషయంలో అధికారులు ప్రస్తుతం అందుబాటులో వున్న టెక్నాలజీతో పాటు, శాస్త్రీయ పద్దతిను కూడా అనుసరిస్తూ దర్యాప్తు చేపట్టాలి. గతం లో నమోదైన పెండింగ్ లో వున్న కేసులను త్వరితగతిన పరిష్కరించాలని, ప్రధానంగా మహిళలపై జరిగిన నేరాలకు సంబంధించి కేసుల్లో దర్యాప్తు పారదర్శకంగా నిర్వహించి వేగవంతం చేయడంతో పాటు, నిందితులకు కోర్టులో శిక్షలు పడేవిధంగా తగు సాక్ష్యాధారాలను కోర్టుకు అందజేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీ కేసులలో, పోక్సో కేసులలో బాధితులకు కంపన్సేషన్ త్వరగా అందేలా చూడాలని, కన్విక్షన్ శాతాన్ని పెంచాలన్నారు. మహిళల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలి. మహిళలు, బాలికల, మైనర్ బాలుర మిస్సింగ్ కేసుల్లో అధికారులు వేగంగా స్పందించాలి, మిస్సింగ్ కేసుల చేదనకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రాపర్టీ నేరాల ప్రత్యేక దృష్టి సారించి నేరాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని, నిందితుల పట్టుకోవడానికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించి టీమ్స్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి రోజు పోలీస్ స్టేషన్ పరిధిలో అర్ధగంట సమయం ప్రధాన చౌరస్తా, గ్రామాల వారిగా రోడ్ పై విషబుల్ గా ఉండాలని, ఎన్ఫోర్స్మెంట్ వర్క్ చేయడం వలన మీమీ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీస్ ప్రసెన్స్ కనిపిస్తుందని, మీ గుర్తింపు, పోలీస్ శాఖ కీర్తి పెరుగుతుందని, ప్రజలకు పోలీస్ ఎల్లప్పుడూ అందుబాటులో ఉన్నది అనే నమ్మకం, భరోసా కలుగుతుందన్నారు. రోడ్డు ప్రమాదలలో ఎక్కువ శాతం యువత చనిపోవడం జరుగుతుంది. రోడ్డు ప్రమాదాల నివారణకు రోడ్డు సేఫ్టీ విభాగంతో కల్సి పనిచేయాలని, ముఖ్యంగా రోడ్డు ప్రమాదాలు అధికంగా జరిగే ప్రాంతాలను గుర్తించడంతో పాటు రోడ్డు ప్రమాదాలకు గల కారణాలపై విశ్లేషణ చేసి ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలు చేపట్టాలని, విలేజ్ రోడ్ సేఫ్టీ కమిటీ ఏర్పాటు చేయాలి. రోడ్ సేఫ్టీ వాలింటర్స్ ను తయారు చేయాలి అని ఆదేశించారు. ప్రస్తుతం సైబర్ క్రైమ్స్ అనేది ఒక పెద్ద సమస్య. సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు విస్తృత ప్రచారం అవసరమని తెలిపారు. సమస్యలకు తక్షణ పరిష్కారం కోసం బాధితులకు సకాలంలో సహాయం అందేలా చూడాలని సూచించారు. చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడిన చట్టపరమైన కఠినమైన చర్యలు తప్పవని గంజాయి నియంత్రణ కు ప్రత్యేక టీమ్ లు ఏర్పాటు చేయాలని, గంజాయి, డ్రగ్స్ వంటి నేరాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని, అదేవిదంగా చట్ట విరుద్ధంగా ఎవరు పనిచేసిన ఎవరిని వదిలి పెట్టేది, ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. పోలీస్ శాఖ, రామగుండం పోలీస్ కమీషనరేట్ ప్రతిష్ట కు భంగం కలిగించే విధంగా విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే సహించేది లేదని శాఖ పరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పోలీస్ అధికారుల పనితీరుపైనే రామగుండము పోలీస్ కమిషనరేట్ కీర్తి ప్రతిష్టలు ఆధారపడి వుంటాయని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ సమావేశంలో మంచిర్యాల డిసిపి ఎ.భాస్కర్ ఐపిఎస్., పెద్దపల్లి డిసిపి కరుణాకర్, అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్, గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్, మంచిర్యాల ఏసీపీ ఆర్.ప్రకాష్, పెద్దపల్లి ఏసీపీ జి.కృష్ణ, బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్, ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాస్, సీసీ పిఎస్ ఏసీపీ రంగా రెడ్డి, సిసియస్ ఏసీపీ నాగేంద్ర గౌడ్, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, ఏఓ శ్రీనివాస్, కమీషనరేట్ పరిది ఇన్స్పెక్టర్లు, ఎస్ఐలు, సీఐలు, వివిధ వింగ్స్ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

# జమ్మికుంట తాహసిల్దార్ నల్లా.వెంకటరెడ్డి ఆధ్వర్యంలో ఇసుక వేలం పాట



**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట అక్టోబర్15**
కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో ఎలాంటి పత్రాలు లేని ఇసుక ట్రాక్టర్లు పట్టుకొని తహసిల్దార్ కార్యాలయానికి తరలించడం జరిగినది అట్టి ఇసుకను అదనపు మొదటి జ్యుడిసియల్ మేజిస్ట్రేట్ హుజురాబాద్ దిగువ చూపిన ఉత్తర్వుల క్రమము వివిధ కేసులలో ప్రభుత్వపరము చేయబడిన ఇసుక తేది 31.10.2025 రోజున ఉదయం 11-00 గంటలకు వేలము వేయబడును కావున ఆసక్తిగలవారు ఈవేలంలో పాల్గొనుటకు తెలుపనైనది.
ఇసుక నిలువ ఉన్న స్థలము తహసిల్దార్ కార్యాలయము ముందు, జమ్మికుంట. ఇసుక వేలము వేయు చోటు తహసిల్దార్ కార్యాలయము, జమ్మికుంట.
ఇసుక పరిమాణము
ధరావత్తు సొమ్ము
ట్రాక్టర్ ట్రిప్పులు (60)
60,000/-
టిప్పర్ ట్రిప్పులు (01)
5,000/-
మిని టిప్పర్ ట్రిప్పులు (02)
5,000/-
ఆసక్తి గలవారు వేలంలోగా ఎప్పుడైనను నిలువలను తనిఖీ చేసుకోవచ్చును.

**షరతులు:**

1. కేసువారిగా ఇసుక వేలం వేయబడును.
2. వేలం ప్రారంభ సమయములో ధరావత్తు సొమ్ము చెల్లించిన వారినే వేలంలో అనుమతించబడును.
3. వేలంలో అత్యధిక పాటదారు వేలం మొత్తం సొమ్మును వెంటనే చెల్లించవలెను. లేనితీరుకు ధరావత్తు సొమ్ము వాపసు ఇవ్వబడదు మరియు వేలం రద్దు చేయబడును.
4. వేలంలో పాల్గొనిన వారికీ వేలం ముగిసిన వెంటనే వారి సొమ్ము వాపసు ఇవ్వబడును. అత్యధిక పాటదారు సొమ్ము మాత్రమే వేలంకు అనుగుణంగా సర్దుబాటు చేయబడును.
5. ఇట్టి వేలమును ఎదైన కారణముగాకాని రద్దు చేయుటకు దిగువ సంతకం దారుకు అధికారం కలదు.

**దీని ప్రతి:**

1. అదనపు ప్రథమ శ్రేణి జ్యుడిషియల్ మేజిస్ట్రేట్, హుజురాబాద్ సమర్పించనైనది.
2. తహసిల్దార్ కార్యాలయము, జమ్మికుంట నోటీసు బోర్డుకు.
3. మండల పరిషత్ కార్యాలయము, జమ్మికుంట నోటీసు బోర్డుకు.
4. పోలీసు కార్యాలయము, జమ్మికుంట నోటీసు బోర్డుకు
5. పురపాలక సంఘ కార్యాలయము, జమ్మికుంట నోటీసు బోర్డుకు. పంపించడం జరిగిందని తహసిల్దార్ వెంక రెడ్డి తెలిపారు

# కళాశాల మైదానంలో అథ్లెటిక్స్ స్టేడియం ను నిర్మించరాదు

**– అఖిలపక్ష విద్యార్థి సంఘ నాయకుల ( జేఏసీ)**




**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట అక్టోబర్ 15**
జమ్మికుంట పట్టణంలో గల ఆదర్శ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో అథ్లెటిక్స్ మినీ స్టేడియం నిర్మించాలని కలెక్టర్ ఆదేశాలు కళాశాల ప్రిన్సిపల్ కు పంపడం జరిగింది ఈ విషయం తెలుసుకున్న జమ్మికుంట అఖిలపక్ష విద్యార్థి సంఘాల నాయకులు వెంటనే కళాశాలకు వెళ్లి కళాశాల ప్రిన్సిపాల్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది తదనంతరం మీడియాతో మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుంచి ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానం ఏదైతే ఉందో 20 ఎకరాలకు గాను ఈరోజు అది కాస్త 8 ఎకరాలకు రావడం జరిగింది దానిపైన పలుమార్లు జమ్మికుంటలో గాని కరీంనగర్ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకునే వైనం లేదు కావున ఈ యొక్క అథ్లెటిక్స్ మినీ స్టేడియం వస్తే కనుక కళాశాలకు రోజు వాకింగ్ కానీ పరిసర ప్రాంతంలో పిల్లలు గానీ ఆడుకోవడానికి వచ్చే వారి స్వేచ్ఛకు భంగం కల్పించినట్లు అవుతుందని తెలియజేయడం జరిగింది. కావున ఏదైనా అభివృద్ధి చేయాలనుకుంటే కళాశాలకు సంబంధించి అభివృద్ధి చేసిన దానికి మేము అంగీకరిస్తాము అలాగే ఈ యొక్క అథ్లెటిక్స్ మినీ స్టేడియాన్ని నిర్మించాలనుకుంటే ముందుగా కబ్జాకు గురైనటువంటి ఇళ్లను కూల్చేసి కళాశాల స్థలాన్ని కళాశాలకు అప్పజెప్పిన తరువాత ఈ యొక్క స్టేడియం గురించి చర్చిద్దాం అని అన్నారు ఈ యొక్క కార్యక్రమంలో గట్టు సాయిరాం, అమ్మ వెంకటేష్ యాదవ్, ఎండీ సజ్జద్, మాదారం రత్నాకర్, సుధీర్, రాజేష్, విష్ణు, నవీన్, సందీప్ తదితరులు పాల్గొన్నారు

# జనావాసాల మధ్యలోనే బాణసంచా దుకాణాల ఏర్పాటుకు సిద్ధమైన వ్యాపారస్తుల పైన చర్యలు తీసుకోవాలి

**– డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గొర్రెంకల సురేష్.**



**కరపత్రం ప్రతినిధి మంథని అక్టోబర్ 15**
దీపావళి దగ్గర పడుతున్న నేపథ్యంలో మంథని పట్టణ కేంద్రంలో జనావాసాల మధ్య ప్రజలు నివసించే ఇండ్లకు దగ్గరలోనే బాణసంచా టపాకాయల దుకాణాల ఏర్పాటుకు వ్యాపారస్తులు మంథని చైతన్యపురి కాలనీ ముక్తి ఆశ్రమం ముందర స్థలం చదును చేసినప్పటికిని మంథని పట్టణవాసుల నుండి తీవ్ర విమర్శలు మొదలైనట్టుగా సమాచారం.. దూర ప్రదేశాల నుండి అనుమతి లేకుండా టపాకాయలు తీసుకొని వచ్చి పాతబడిన టపాకాయలను నూతనంగా ఏర్పాటు చేసే బాణసంచా దుకాణాల్లో అమ్మడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని బాణసంచా దుకాణదారులు కొనుగోలు దారులను ఆకర్షించడానికి లక్కీ డ్రాలు సైతం సిద్ధం చేస్తున్నారని లక్కీ డ్రాల తో కొనుగోలుదారులను ఆకర్షించి దీపావళి దుకాణాల ఏర్పాటు పేరుతో భారీ దోపిడి కొనసాగే అవకాశం ఉందని దుకాణాల ఏర్పాటుకు అనుమతులు, మౌలిక సదుపాయాలు ఖాళీ స్థలంలో ఏర్పాటు చేస్తున్నప్పటికిని ఆ ఖాళీ స్థలం జనావాసాల మధ్యలోనే ఉండడం విడ్డూరం దీపావళి బాణసంచా దుకాణాల ఏర్పాటను మంథని చైతన్యపురి కాలనీలో ప్రజల ఇండ్లు మరియు ముక్తి ఆశ్రమం పక్కనే ఏర్పాటు చేయడం వలన ప్రమాదాలు జరిగే అవకాశం లేకపోలేదు ఖాళీ స్థలం అయినప్పటికీని దుకాణాల చుట్టూ జనావాసాలు ఉన్నందున ఇక్కడ బాణసంచా విక్రయాలకు అనుమతులు ఇవ్వద్దని పలువురు విజ్ఞప్తి విజ్ఞప్తి చేస్తున్నారు జనావాసాల మధ్యలో బాణసంచా దుకాణాలను ఏర్పాటు చేసే క్రమంలో సరైన ఫైర్ సేఫ్టీ ఇతర అనుమతులు లేకపోవడం వలన ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని పండగ పూట ప్రజలకు ఏదైనా ప్రమాదం జరిగితే దుకాణాలను నిర్వహించే యజమానులే బాధ్యత వహించాలని దీపావళి టపాకాయల దుకాణాల అనుమతులు మరియు ఇతర ఏర్పాట్ల పైన సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకొని బాణాసంచా దుకాణాలను మంథని పట్టణ కేంద్రానికి దూరంగా ఏర్పాటు చేసేలాగా చర్యలు తీసుకోవాలని భారత ప్రజాతంత్ర యువజన సమైక్య (డివైఎఫ్ఐ ) జిల్లా అధ్యక్షులు డిమాండ్ చేశారు.

# ఘనంగా భారత రత్న డాక్టర్ అబ్దుల్ కలాం జయంతి వేడుకలు

**కరపత్రం ప్రతినిధి మంథని అక్టోబర్ 15**
మంథని పట్టణం రాజగృహ లో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆదేశాల మేరకు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ రాష్ట పతి. భారత రత్న డాక్టర్ అబ్దుల్ కలాం జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు అబ్దుల్ కలాం చిత్ర పాఠానికి పూల మళ వేసి ఘన నివాళులు అర్పించారు అనంతరం వారు



మాట్లాడుతూ అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ వచ్చే జయంతి వరకు అబ్దుల్ కలాం విగ్రహన్ని మంథని లో పెట్టిస్తాను అని మాట ఇచ్చారని తెలపటంతో నాయకులు సంతోషం వ్యకం చేశారు ఈ కార్యక్రమం లో మంథని బీఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఏగోలపు శంకర్ గౌడ్,ప్రధాన కార్యదర్శి వేముల లక్ష్మణ్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్,సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు కనవేన శ్రీనివాస్, జంజర్ల శేఖర్.మాజీ ఎంపీటీసీ. వేల్పుల గట్టయ్య,మంతెన లక్ష్మిణ్,పుప్పాల తిరుపతి,ఆకుల రాజబాబు,గుర్రం సదానందం ,అమ్ముకుట్టి మల్లేష్, SK బాబా,జంజర్ల మురళి మోహన్, ఇర్ఫన్,అసిఫ్ ఖాన్,పోలు కనకరాజు, చిలుక సారయ్య,మబ్బు నాగరాజు,బోనాల నరేందర్,దాసరి దర్మేందర్ తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

# బీసీ జేఏసీ రాష్ట్ర బంద్ జయప్రదం చేయండి

**– పూలే ఆశయ సాధన సమితి (పాస్) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సంగాని మల్లేశ్వర్**


**కరపత్రం ప్రతినిధి కాకతీయ యూనివర్సిటీ:**
బీసీ రిజర్వేషన్ల అమలు కోసం ఈ నెల 18న తలపెట్టిన బంద్ ను విజయవంతం చేయాలని పూలే ఆశయ సాధన సమితి (పాస్) రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ సంగని మల్లేశ్వర్ పిలుపునిచ్చారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధన కోసం కాకతీయ విశ్వవిద్యాలయం పూలే ప్రాంగణంలో పాస్ ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సంగని మల్లేశ్వర్ మాట్లాడుతూ ఈ నెల 18న బీసీ జేఏసీ తలపెట్టిన రాష్ట్ర బంద్ లో సబ్బండ వర్గాలు పార్టీలకతీతంగా పాల్గొని విజయవంతం చేయాలని, అప్పుడే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దిగి వచ్చి రిజర్వేషన్ అమలుకు అడ్డంకులు సృష్టించరని విజ్ఞప్తి చేశారు. ఈ బంద్ లో
రాష్ట్రంలోని అన్ని బీసీ సంఘాలు, కుల సంఘాలు పాల్గొని ఐక్యత చాటినప్పుడే




రిజర్వేషన్ వ్యతిరేకల్లో వణుకు పుట్టుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాస్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చందా మల్లయ్య, పాస్ జిల్లా ఉపాధ్యక్షులు మెరుగు బాబు యాదవ్, పాస్ నాయకులు బోళ్ల వీర ప్రతాప్, డాక్టర్ వంగల సుధాకర్, నీలం ప్రనూప్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన కమిటీ నియామకం

**కరపత్రం ప్రతినిధి వేములవాడ**
వినియోగదారుల సంక్షేమ సంఘం వేములవాడ నియోజకవర్గ నూతన కమిటీని రాష్ట్ర అధ్యక్షులు తొగరి కరుణాకర్ బుధవారం నియమించారు. కమిటీ నియోజకవర్గ అధ్యక్షులుగా గుడిసె ప్రవీణ్, న్యాయ సలహాదారులుగా సీనియర్ న్యాయవాది బొడ్డు గంగరాజు,ఉపాధ్యక్షులుగా న్యాయవాది ముత్యం రాము గౌడ్, ప్రధాన కార్యదర్శిగా గొల్లపెల్లి వేణు,కోశాధికారిగా గున్నాల నరేష్,సంయుక్త కార్యదర్శిగా దూస రాజేందర్,కార్యవర్గ సభ్యులుగా గద్దెపాక గౌరీశంకర్ లను నియమించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిమ్మశెట్టి రాజు, రాష్ట్ర కోశాధికారి నందగిరి చంద్రశేఖర్ పాల్గొన్నారు.


Regd.No. 942/2019
Regd.No. 621/2025
FORUM FOR INFORMATION RIGHTS
(సమాచార హక్కుల సంఘం)
CONSUMERS WELFARE ASSOCIATION
(వినియోగదారుల సంక్షేమ సంఘం)
State President : తొగరి కరుణాకర్ Senior Journalist & BA (LLB)
State General Secretary : కనకరవు శ్రీనివాస్ Journalist & Advocate
State General Secretary : నిమ్మశెట్టి రాజు Journalist
Date: 15-10-25
Vice Presidents : SAYYAD SHABBIR, MD.ABDUL SALEEM
Joint Secretary : PAMPARI NAGARAJU
Treasurer : N.CHANDRA SHEKAR
Legal Advisors : M.NAGARJUNA, M.RAMU, A.DINESH KUMAR
Executive Members : R.KRISHNAVENI, CH.POORNIMA DEVI, G.PRAVEEN
రాష్ట్ర అధ్యక్షులు
PRESIDENT
Thogari Karunakar
Vemulawada Association of Press & Telangana Working Journalists Federation-Vemulawada